ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

సూర్యాపేట

5

శనివారం 15 మార్చి 2025

** ఇఫ్తార్ : 6.32 | సహర్ : 5.02 (ఆదివారం)

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	18004251442
యాదాద్రి	1800 425 7106
సూర్యాపేట	1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 66

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.120	180	200
సూర్యాపేట	రూ.95	140	170
నల్లగొండ	రూ.125	195	210

ఉష్ణోగ్రత గరిష్ఠం 36.5 | కనిష్ఠం 21.0



సూర్యాపేటలో రంగులు పూసుకుంటూ సందడి చేస్తున్న యువతులు

ఆనందోత్సాహాలతో.. హోలీ

- రంగులు చల్లుకుంటూ వేడుకలు జరుపుకున్న ప్రజలు
- ఉదయం నుంచి అన్ని ప్రాంతాల్లో హోలీ సందడి
- ర్యాలీలతో సందడి చేసిన యువకులు

జిల్లా వ్యాప్తంగా హోలీ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. చిన్నాపెద్దా తారతమ్యం లేకుండా రంగులు చల్లుకుంటూ, నృత్యాలు చేస్తూ గడిపారు. ఏ పల్లె, పట్టణం వీధి చూసినా ఉదయం నుంచి సందడి కనిపించింది. ముఖ్యంగా చిన్నారులు గల్లీల్లో సం దడి చేశారు. ఒకరికొకరు రంగులు పూసుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలు పట్టణాల్లో యువకులు ర్యాలీగా బయలుదేరి ఊరంతా సందడి చేశారు. ఒక్కదగ్గరికి చేరి డీజే సౌండ్స్ పాటలతో హోరెత్తించారు. ఇదిలా ఉండగా కోదాడ, హుజూర్‌నగర్ మండలాల్లో వేడుకల్లో ఘనంగా నిర్వహించారు.

వివరాలు 8వ పేజీలో



మంత్రి సీతక్క ఇంటి వద్ద హోలీ వేడుకల్లో పటేల్ రమేష్‌రెడ్డి



సూర్యాపేటలో హోలీ వేడుకల్లో యువకులు

పల్లెల్లో మళ్లీ చిచ్చు



పెరుగుతున్న నాటుసారా తయారీ

కేసులు నమోదు చేస్తున్నా ఆగని వైనం

నల్లగొండ జిల్లాలో నాటుసారా తయారీ మళ్లీ జడలు విప్పుతోంది. ముఖ్యంగా మిర్యాలగూడ, దేవరకొండ డివిజన్లలో నాటుసారా తయారీ విపరీతంగా సాగుతోంది. ఇటీవల మద్యం ధరలు పెరగడం, తక్కువ ధరకు వస్తుండటంతో మద్యం ప్రియులు నాటుసారా వైపు మళ్లుతున్నారు. దీంతో చిన్న వయస్సులో కుటుంబ పెద్దలను కోల్పోయి ఆ కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయి. ఇంటి బాధ్యత మహిళలపై పడుతోంది. ఒక్క త్రిపురారం మండలం పెద్దదేవులపల్లిలో 100 మంది సారాతాగి మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు.

పచ్చని సంసారంలో సారా తెచ్చిన చిచ్చు

(ఆంధ్రజ్యోతి-త్రిపురారం) పచ్చని సంసారంలో నాటుసారా చిచ్చుపెట్టింది. సారాకు బానిసైన ఓ వ్యక్తి మానలేకపోయాడు. ఆరోగ్యం క్షీణించి మృతిచెందాడు. దీంతో ఆ కుటుంబం వీధిన పడింది. ఈ విషాదం నల్లగొండ జిల్లా త్రిపురారం మండలం పెద్దదేవులపల్లి గ్రామంలో జరిగింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. ఓ యువతి తల్లిదండ్రులు చిన్నప్పుడే చనిపోయారు. తాత పెంచి పెద్దచేశాడు. 2018లో 18ఏళ్లకే వివాహం చేశారు. భర్తకు 1.5 ఎకరాల భూమి ఉండటంతో వ్యవసాయం చేస్తూనే కూలి పనులకు వెళ్లేవాడు. పెళ్లికాక ముందు నుంచే అతడికి సారా తాగే అలవాటు ఉంది. పెళ్లయిన తర్వాత అదే పరిస్థితి. చివరకు ఆరోగ్యం క్షీణించడంతో చికిత్స అవసరాలకు 10 గుంటలు విక్రయించి రూ.10లక్షల వరకు ఖర్చుచేశారు. తర్వాత కూడా సారా మానకపోవడంతో 2024లో మృతిచెందాడు. దీంతో ఆ కుటుంబం పరిస్థితి దయనీయంగా మారింది. భార్య వయస్సు 24 సంవత్సరాలు, కుమార్తె వయసు ఆరేళ్లు. ప్రస్తుతం కుటుంబం గడవడం కష్టంగా మారింది.



- మిగతావివరాలు 7వ పేజీలో

మహిళా సంఘాలకు సాధికారత

- ప్రభుత్వ పాఠశాలల యూనిఫాంలు కుట్టే బాధ్యత
- విద్యార్థులకు తొలిరోజే అందజేతకు యత్నాలు
- గతేడాది బకాయిలు రూ.24.64 లక్షలు



వివరాలు 7లో

నిఘా నామమాత్రమే..

ప్రాథమిక ఆరోగ్యం కేంద్రాల్లో సేవలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నామమాత్రంగా మిగిలిపోయాయి. ఏర్పాటుచేసిన ఒకటి, రెండు నెలలు సరిగ్గానే పనిచేసినా ఆ తర్వాత నిర్వహణ వైఫల్యంతో పనిచేయడం లేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో దాదాపు 50శాతానికి పైగా పీహెచ్‌సీలతో సీసీ కెమెరాలు పనిచేయని వైనం 'ఆంధ్రజ్యోతి' విజిట్‌లో తేటతెల్లమవుతోంది.

(ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్)



- పీహెచ్‌సీలలో అలంకార ప్రాయంగా సీసీ కెమెరాలు
- నెట్‌వర్క్ లేక, మరమ్మతులు చేయక పనిచేయని వైనం
- పలుచోట్ల విద్యుత్ కనెక్షన్లు తొలగించి పక్కన పడేసిన దుస్థితి

ప్రధానంగా నెట్‌వర్క్ లేకపోవడం, రీచార్జి చేయకపోవడం, కెమెరాల కు విద్యుత్ కనెక్షన్లు తొలగించివేయడం వంటి కారణాలతో అవి నిరుపయోగంగా మారిపోయాయి. పలు చోట్ల కెమెరాలు ఉన్నప్పటికీ విద్యుత్ కనెక్షన్లు తొలగించివేసి వాటిని పనిచేయకుండా చేశారు. అదేవిధంగా మరమ్మతులు వస్తే ఏజన్సీకి సమాచారమిచ్చి, ఆపై వాటిని మరమ్మతులు చేయించడంలో పట్టింపులేకుండా వ్యవహరిస్తున్నారు. సీసీ కెమెరాలుంటే వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాల్సి ఉండడంతో పాటు, వైద్యసేవలు, మందుల విషయంలో పూర్తి పారదర్శకంగా వ్యవహరించాల్సి ఉంటుండడంతో కొన్నిచోట్ల వాటిని ఉద్దేశ్యపూర్వకంగా పనిచేయకుండా చేశారనే ఆరోపణలు ఉన్నాయి.

సూర్యాపేట జిల్లాలోనూ అదే పరిస్థితి..

సూర్యాపేట జిల్లాలోనూ పలు పీహెచ్‌సీలలో సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. కొన్ని చోట్ల నెట్‌సదుపాయం లేక, మరికొన్ని చోట్ల విద్యుత్ కనెక్షన్లు లేకుండా చేయడం ద్వారా నిఘా లేకుండా పోయింది. కెమెరాల్లేకపోవడంతో డాక్టర్లు సిబ్బంది ఇష్టానుసారంగా వారికి వీలైన సమయంలో వచ్చిపోతున్నారని, సమయపాలన కొరవడిందని పలు పీహెచ్‌సీలలో రోగులు వాపోతున్నారు. మునగాల మండల కేంద్రంలో జాతీయ రహదారి వెంట ఉన్న పీహెచ్‌సీలో రెండేళ్లుగా కెమెరాలు పనిచేయడం లేదని వైద్యాధికారి రవీందర్ తెలిపారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని లింగగిరి పీహెచ్‌సీలోని సీసీకెమెరాలకు ఇంటర్‌నెట్ సదుపాయం లేదు. కాంట్రాక్ట్ ఏజన్సీనే నెట్‌సదుపాయం కల్పించాల్సి ఉండగా, వారు పట్టించుకోవడం లేదు. తిరుమలగిరిలో మూడేళ్ల క్రితం రెండు సీసీ కెమెరాలు ఏర్పాటుచేసినా ఒక్కటి కూడా పనిచేయడం లేదు. అడిగేవారు లేకపోవడంతో అవి మూలకుపడ్డాయి. మోతే మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఉన్న సీసీకెమెరాలు పనిచేయడం లేదు. నెట్ సదుపాయం లేకపోవడంతో ఇవి పనిచేయడం లేదని చెబుతున్నారు.

వైద్యులు ఉన్న సమయంలో విద్యుత్ కనెక్షన్ ఉంచుతున్నారని, వారు లేని సమయంలో కనెక్షన్ తప్పించి పక్కనపడేస్తుండడంతో జిల్లా కేంద్రం నుంచి పర్యవేక్షణ కొరవడుతుందని దీన్ని నియంత్రించాలని స్థానికులు చెబుతున్నారు. ఆత్మకూరు ఎస్ పీహెచ్‌సీలో మూడు సీసీ కెమెరాలు నాలుగైదేళ్లుగా నెట్ సదుపాయం లేక నిరుపయోగంగా మారాయి.

జిల్లాలో నామమాత్రంగా సీసీ కెమెరాల నిఘా

మోత్కూరు: మోత్కూరు పీహెచ్‌సీలో ఉన్న సీసీ కెమెరాలు పని చేస్తున్నప్పటికీ, ఆస్పత్రిలో చూసేందుకు మాత్రం మానిటర్ పని చేయడం లేదు. మూడు, నాలుగు ఏళ్ల క్రితం సీసీ కెమెరాలు అమర్చినప్పుడే మానిటర్ ఇవ్వలేదని, ఆస్పత్రిలో ఉన్న ఓ పాత మానిటర్ బిగిస్తే అదీ పని చేయడం లేదని సిబ్బంది తెలిపారు. ఆస్పత్రిలో కనీసం 8 కెమెరాలైనా అవసరం ఉండగా, ప్రస్తుతం డాక్టర్లు రోగులను పరీక్షించే గది, ల్యాబ్, ఫార్మసీ గదుల్లో మూడు కెమెరాలు మాత్రమే ఉన్నాయి. ఆస్పత్రి ముందు, వెనుక, వెయిటింగ్ హాల్, ఓపీకి చికిత్స చేసే గది, వార్డు గదిలో సీసీ కెమెరాలు అవసరమని చెబుతున్నారు. ఇక్కడి సీసీ కెమెరాలతో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం నుంచి పర్యవేక్షిస్తారని వైద్యాధికారి డాక్టర్ హేమంత్‌కుమార్ తెలిపారు. యాదగిరిగుట్టలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మూడు సీసీ కెమెరాలు ఉన్నప్పటికి డిస్‌ప్లే మరమ్మతులకు లోనైనా వాటి నిర్వహణను ఎవరూ పట్టించుకోవడం లేదు. అడ్డగూడురు పీహెచ్‌సీలో సీసీ కెమెరాలు ఇంటర్నెట్ రీచార్జి చేయకపోవడంతో పనిచేయడం లేదని డాక్టర్లు తెలిపారు.వలిగొండ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పీహెచ్‌సీలో, చౌటుప్పల్ మున్సిపాల్టీలోని తంగడపల్లి పీహెచ్‌సీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయలేదు.వేములకొండ, బొమ్మలరామారం, ఆలేరు మండలం శారాజీపేట పీహెచ్‌సీ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మూడు సీసీకెమెరాలు ఏర్పాటు చేసినా, నెట్వర్క్ లేక, సిగ్నల్స్ అందక కెమెరాలు పనిచేయడం లేదు.



జగదీ‌ష్‌రెడ్డిని సస్పెండ్ చేయడం దుర్మార్గం



మఠంపల్లిలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మఠంపల్లి, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): శాసన సభ సమావేశాల నుంచి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీ‌ష్‌రెడ్డిని సస్పెండ్ చేయడం దుర్మార్గమని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. సస్పెన్షన్‌కు నిరసనగా బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం మట్టపల్లి-హుజూర్‌నగర్ ప్రధాన రహదారిపై అంబేడ్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, ప్రభుత్వాన్ని నిలదీసిన మాజీ మంత్రిని బడ్జెట్ సమావేశాల పూర్తయ్యే వరకూ సస్పెండ్ చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, నాయకులు మన్నెం శ్రీనివా‌స్‌రెడ్డి, కే వెంకటరెడ్డి, రామచంద్రయ్య, లక్ష్మీనరసింహరాజు, పాండునాయక్, రామారావు, రాజీవ్, జాల కిరణ్, పల్లె మట్టయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ ఇందిరాసెంటర్‌లో బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. జగదీ‌ష్‌రెడ్డిని సస్పెండ్ చేసిన విధానం సరికాదన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మునిసిపల్ మాజీ వైస్‌చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ రెక్క ల శంభిరెడ్డి, ముల్కలపల్లి రాంబాబు, కేఎల్ఎన్ రెడ్డి, గుజ్జుల సుజాతఅంజిరెడ్డి, గల్లా సైదు లు, వీరయ్య, నందిరెడ్డి సైదిరెడ్డి, తోట బిక్షం, సుందరయ్య, చీకూరి రాజారావు, నాగరాజు, శంభయ్య, అలీపాషా, అంజి, అబ్దుల్‌నబీ, దొడ్డా నర్సింహారావు, పచ్చిపాల ఉపేందర్, చిలకరాజు అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

గరిడేపల్లి : బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో శుక్రవారం దిష్టిబొమ్మను దహనం చేశారు. జగదీ‌ష్‌రెడ్డి సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొప్పుల సైదిరెడ్డి, గుగులోతు కృష్ణానాయక్, కడియం వెంకటరెడ్డి, కీత రామారావు, రామ్ సైదులు, గాలి రామకృష్ణ, రాజమహ్మద్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల : అసెంబ్లీ సమావేశాల నుంచి మాజీ మంత్రి జగదీ‌ష్‌రెడ్డిని సస్పెండ్ చేయడంపై బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలకేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చే శారు. కార్యక్రమంలో నాయకులు అరి బండి సురే‌ష్‌బాబు, దొండపాటి అప్పిరెడ్డి, సైదులు, లింగయ్య, పిచ్చిరెడ్డి, లచ్చిరెడ్డి, రాజే ష్, శేఖర్, శ్రీను, రాములు, రవీందర్, నాగార్జున్, గురయ్య, సుదర్శన్ పాల్గొన్నారు.

వైభవంగా నరసింహుడి కల్యాణోత్సవం



మండపంలో కల్యాణ తంతు నిర్వహిస్తున్న పండితులు

మునగాల రూరల్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రేపాల శ్రీలక్ష్మీనరసింహ ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి స్వామి వారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టువస్త్రాలతో ఉత్సవమూర్తులను అలంకరించి అశ్వవాహనం, పల్లకీలో మంటపానికి తీసుకువచ్చారు. కల్యాణానికి ముందు విశేష ఘట్టమైన ఎదుర్కోళ్ల కార్యక్రమాన్ని దివిటీల, మంగళవాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్చరణల నడుమసాగింది. అనంతరం కల్యాణ మండపంలో ఎదురెదురుగా అధిష్ఠింపజేసి, వారి తరుపున భక్తులు పెళ్లిపీఠలపై కూర్చున్నారు. వేద పండితులు కల్యాణ తంతును జరిపించారు. నరసింహస్వామి లోకకల్యాణం విశిష్టతను భక్తులకు పండితులు వివరించారు. అనంతరం మాంగళ్యధారణ జరిగింది. కల్యాణోత్సవానికి ముఖ్యఅతిథిగా మాధవరం గ్రామానికి చెందిన, మేడ్చల్ డీసీపీ నంద్యాల కోటిరెడ్డి దంపతులు హాజరయ్యారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ నిర్వాహకులు, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌లు అన్ని ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ సారిక రామయ్య, ప్రధాన అర్చకులు చివలూరి రామకృష్ణాచార్యులు, బాబు, వేణు, కొప్పుల జైపాల్‌రెడ్డి, నల్లపాటి శ్రీనివాస్, నరేంధర్‌రెడ్డి, నర్సిరెడ్డి, బుచ్చిరెడ్డి, వీరారెడ్డి, రమేష్, సీతారాములు, కృష్ణారెడ్డి, పురావస్తు నిపుణులు కే జితేందర్‌బాబు, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా దుర్గాదేవి వార్షికోత్సవ పూజలు

మండలకేంద్రంలో కనకదుర్గాదేవి ఆలయంలో వార్షికోత్సవ పూజలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. హోమాలు, కుంకుమ అర్చనలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు, సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

మట్టపల్లిలో శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం

మఠంపల్లి, మార్చి 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని మట్టపల్లి శ్రీలక్ష్మీనృసింహస్వామి క్షేత్రంలో నిత్యకల్యాణాన్ని శుక్రవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో విష్వక్సేన పూజ, రక్షాబంధనం, ఇతర పూజాధికాలు నిర్వహించారు. నిత్యకల్యాణాన్ని వైభవంగా జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ధర్మకర్తలు చెన్నూరి విజయ్‌కుమార్, మట్టపల్లిరావు పాల్గొన్నారు.

స్పీకర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

నాగారం, మార్చి 14 (ఆంధ్రజ్యోతి) : అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌ను అవమాన పరిచిన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీ‌ష్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు జగదీ‌ష్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఓడించి ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా బుద్ధిరాలేదన్నారు. ప్రజలు కోసం అసెంబ్లీలో ప్రజల కోసం ఒక్కరోజైనా కేసీఆర్ మాట్లాడలేదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, బయ్యం వెంకన్న, మంగదుడ్ల దశరథ, జాజుల వీరయ్య, కన్నెబోయిన వెంకటబిక్షం,పంది శ్రీను, చిప్పలపల్లి మల్సూర్ సైదులు పాల్గొన్నారు.



నాగారంలో ఎమ్మెల్యే జగదీ‌ష్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

జగదీ‌ష్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

తుంగతుర్తి, మార్చి 14 (ఆంధ్రజ్యోతి) : అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై సూర్యాపేట ఎమ్మెల్యే జగదీ‌ష్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. శుక్రవారం తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 16న తుంగతుర్తిలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. దశాబ్దకాలంగా ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన చేయడంలో గత ప్రభుత్వాలు విఫలం అయ్యాయన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం రెండింటినీ విజయవంతంగా అమలుచేసిందన్నారు. అందుకు కృతజ్ఞతా పూర్వకంగా ఏర్పాటుచేసిన ప్రజా బహిరంగసభను విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్‌చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి, మద్దిరాల, నాగారం మండలాల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ముక్కాల అవిలమల్లు, తొడుసు లింగయ్య పాల్గొన్నారు.

నేడువిద్యుత్ సరఫరాలో అంతరాయం

మునగాల రూరల్, మార్చి 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని రేపాల సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వికాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు రేపాల, విజయరాఘవపురం, కలకోవ, జగన్నాథపురం, సీతానగరం, నర్సింహులగూడెం గ్రామాల్లో విద్యుత్ అంతరాయం కలగనున్నట్లు పేర్కొన్నారు.

మాదిగల హక్కులు కాపాడుకోవాలి

హుజూర్‌నగర్ రూరల్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): మాదిగలు తమ హక్కులు కాపాడుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు చింతిర్యాల నాగయ్య, మాజీ జడ్పీటీసీ గల్లా వెంకటేశ్వర్లు, మందా వెంకటేశ్వర్లు కోరారు. ఎమ్మార్పీఎస్ వర్గీకరణను అమలు చేయాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్ర వారం ఐదో రోజు కొనసాగింది. ఒగ్గు విశాఖ, వెంకటేశ్వర్లు, అన్వర్, వెంకటేశ్వర్లుపాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా తిరుపతమ్మ కల్యాణం

నేరేడుచర్ల, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దాచారంలో గోపయ్య, తిరుపతమ్మ దేవతామూర్తుల కల్యాణం శుక్రవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేదపండితులు కొంకపాక రాధాకృష్ణమూర్తి, హరిసురేష్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో కల్యాణ తంతు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ రవీందర్, అన్నపురెడ్డి నారాయణరెడ్డి, లక్ష్మారెడ్డి, కొండేటి వెంకటరెడ్డి, కళింగరెడ్డి, పాపయ్య పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి



సర్వే నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

మునగాల రూరల్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కలకోవలో ప్రజా పోరుబాట కార్యక్రమంలో శుక్రవారం ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలు అధికారంలోకి వచ్చిన తరువాత హామీలను, అమలు చేయడం లేదన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఎండిపోయిన వరి పొలాలకు ప్రభుత్వం నష్టపరిహారం రైతులకు ఎకరానికి రూ. 30 వేలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మండవ వెంకటాద్రి, వెంకట కోటమ్మ, గ్రామశాఖ కార్యదర్శి జ్యోతి, బాబు, పలువురు రైతులు, నాయకులు పాల్గొన్నారు.

పేదలందరికీ రూ. 12వేలు ఇవ్వాలి : సీపీఎం

హుజూర్‌నగర్ : జాబ్‌కార్డులతో సంబంధం లేకుండా భూమిలేని పేదలందరికి ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ కోరారు. శుక్రవారం మండలంలోని శ్రీనివాసపురంలో వ్యవసాయ కార్మికుల స్థితి గతులను తెలుసుకునేందుకు ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ కార్డులకు, ఉపాధి పనికి, కార్మికులకు లింక్ పెట్టి పనిచేసే వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసో ఇస్తామని చెప్పడం వ్యవసాయ కూలీలను మోసం చేయడమేనన్నారు. కార్యక్రమంలో గోపరాజు, నర్సింహాచారి, కృష్ణారావు, బిందు, రాకేష్, కనకయ్య, వీరబాబు, నరేష్, నర్సయ్య పాల్గొన్నారు.

ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం



పెరుగన్న పంపిణీ చేస్తున్న నాగేశ్వరరావు

నేరేడుచర్ల, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం నేరేడుచర్లలో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సరికొప్పుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి పండ్లు, స్వీట్లు, పెరుగన్నం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొమ్మరాజు శ్రీను, చిగుళ్ల సాయిచరణ్, పవన్‌కళ్యాణ్, అంజి, రవి, వాసు, రాకేష్, అనిల్ పాల్గొన్నారు.

వాసవీక్లబ్ గవర్నర్ జన్మదిన వేడుకలు



విజయలక్ష్మిని సన్మానిస్తున్న వాసవీ, వనిత క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): వాసవీక్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి జన్మదిన వేడుకలను మండలకేంద్రంలోశుక్రవారం వాసవీ, వనిత క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెతో కేక్‌కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలోక్లబ్ సభ్యులు రాచకొండ శ్రీను, కందిబండ శ్రీను, సుమంత్, గెల్లి లక్ష్మినర్సింహారావు, ఈగ శ్రీనివాసరావు, కొత్త లక్ష్మణ్, లక్ష్మీప్రసన్న, అరుణ, లత, వాసంతి పాల్గొన్నారు.

దళిత స్పీకర్‌ను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయడం దుర్మార్గం



సమావేశంలో మాట్లాడుతున్న నెమ్మాది భిక్షం

సూర్యాపేటఅర్బన్, మార్చి 14(ఆంధ్రజ్యోతి) : దళిత స్పీకర్‌ను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేయడం దుర్మార్గమని మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే బీఆర్ఎస్ నాయకులను భయపెడితే ఇంకా ఎవరూ ప్రశ్నించరు అనుకోవడం వివేకమన్నారు. 14ఏండ్లు ఉద్యమం చేసి తెలంగాణను సాధించి దేశానికి తెలంగాణను రోల్ మోడల్‌గా చేసిన మాజీ సీఎం కేసీఆర్‌ను అవమానించేలా సీఎం రేవంత్‌రెడ్డి ప్రవర్తనను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. కాళేశ్వరం నీళ్లు తెచ్చి వ్యవసాయాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత కేసీఆర్, జగదీష్‌రెడ్డికే దక్కిందన్నారు.కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జీడిభిక్షం, బొల్లె జానయ్య, వల్దాస్ జానీ, బత్తుల ప్రసాద్, ఉపేందర్, సుదాకర్, నగేష్, వినోద్, మల్లేష్, వీరబాబు, తిరుమలేష్, రేణుక పాల్గొన్నారు.

ఎడవెల్లిలో పాత కమిటీనే కొనసాగుతుంది

నూతన్‌కల్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎడవెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పాత కమిటీనే కొనసాగుతుందని ఆ పార్టీ మండలాధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా బయ్య గంగయ్య యాదవ్ కొనసాగుతాడన్నారు. ఎవరి ఇష్టానుసారం వారు గ్రామ కమిటీలు ప్రకటిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటమన్నారు. సమావేశంలో బయ్య గంగయ్య, దేవయ్య, వెంకన్న, సైదులు తదితరులు ఉన్నారు.

మట్టి మాఫియాను అడ్డుకునేదెవరు?

- అధికారుల కనుసన్నల్లోనే అక్రమ రవాణా
- అక్రమ రవాణాకు పోలీస్ యంత్రాంగం వెన్నుదన్ను?



హుజూర్‌నగర్ ప్రాంతంలో ఎక్స్‌కవేటర్‌తో తవ్వుతున్న మట్టి

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మట్టి మాఫియా పెట్రేగిపోతోంది. అధికారుల కనుసన్నల్లోనే మట్టి రవాణా జరుగుతోంది. నిత్యం వంద ట్రిప్పుల పైనే మట్టి రవాణా చేస్తున్నట్లు సమాచారం. పోలీస్ యంత్రాంగం కనుసైగల్లో జరుగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.
- (ఆంధ్రజ్యోతి-హుజూర్‌నగర్)

అటవీ భూములు, దేవాదాయశాఖ గుట్టలు, బంచరాయి భూములను కబంద హస్తాల్లో పెట్టుకున్న కొందరు వ్యక్తులు మట్టిని విక్రయిస్తున్నారు. ప్రతి టిప్పర్‌కు రూ.5 వేలకు అమ్ముతున్నారు. హుజూర్‌నగర్‌లోని ఫణిగిరి గుట్టలు అక్రమ రవాణాకు అడ్డాగా మారాయి. దీంతో పాటు చిలుకూరు మండలం అనేక ప్రాంతాల్లో ఉన్న గుట్టల నుంచి మట్టిని హుజూర్‌నగర్ ప్రాంతానికి తరలిస్తున్నారు. హుజూర్‌నగర్‌లో అక్రమంగా ఏర్పాటు చేసిన వెంచర్లకు సంబంధించి మట్టి రవాణా చేస్తున్నారు. నిబంధనల మేరకు అనుమతులు తీసుకుని మట్టి రవాణా చేయాల్సి ఉండగా, అధికార పార్టీలో రాజకీయ ముసుగులో ఉన్న కొందరు బడా నాయకులు మట్టి మాఫియాకు వెన్నుదన్నుగా నిలుస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. నియోజకవర్గంలోని ఒక పోలీస్‌స్టేషన్‌కు చెందిన ఎస్‌హెచ్‌ఓ మట్టి అక్రమ రవాణాకు ఊతమిస్తూ వారి వద్ద నుంచి రూ. లక్ష లంచం తీసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.హుజూర్‌నగర్ ప్రాంతంలో ఎక్కడ మట్టి కావాలన్నా ఆ నాయకులే మట్టి సరఫరా చేస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి.

రాత్రిబవళ్లు మట్టి రవాణా

హుజూర్‌నగర్ మండలంలోని అనేక ప్రాంతాల్లో గుట్టలను కొల్లగొట్టి మట్టి రవాణా చేస్తున్నారు. దీంతో పాటు చిలుకూరు నుంచి కొన్ని గుట్టలకు సంబంధించి లీజులకు తీసుకుని మట్టి మాఫియా కొనసాగిస్తున్నారు. హుజూర్‌నగర్ ప్రాంతంలో ఇటీవల వెలిసిన అనేక వెంచర్లకు ఈ మాఫియానే మట్టి రవాణా చేస్తోంది. దీనికి తోడు కొందరు రోడ్డు కాంట్రాక్టర్లు కుమ్మక్కై అభి వృద్ధి పేరిట అక్రమాలకు పాల్పడుతున్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా వందల టిప్పర్లతో మట్టి రవాణా చేస్తున్నారు. తెల్లవార్లు మట్టి రవాణాచేస్తున్న నేపథ్యంలోనే అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పట్టణంలోని కోదాడ రోడ్డులో చిలుకూరు మండలం నుండి హుజూర్‌నగర్‌కు అక్రమంగా మట్టి తరలిస్తుండగా గురువారం తెల్లవారు జామున డ్రైవర్ ముందుగా వెళ్తున్న మరో లారీని ఢీ కొట్టారు. దీంతో డ్రైవర్ వర్మ క్యాబిన్‌లో చిక్కుకుని తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన జరిగినా పోలీసులు అటువైపు కన్నెత్తి చూడలేదు. కేసు నమోదుచేయలేదు. పోలీసు యంత్రాంగం మట్టి మాఫియాకు సహకారం అందించడంతోనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మట్టి రవాణాను నిలిపివేయాలి



హుజూర్‌నగర్ పట్టణంలో అక్రమంగా మట్టి రవాణా చేస్తున్నారు. అధికారులు కూడా పట్టించుకోవడంలేదు. మట్టి మాఫియా నాయకులు పెట్రేగిపోతున్నారు. అక్రమంగా తరలిస్తున్న మట్టిని నియంత్రించాలి. గుట్టలు కొల్లగొడుతున్నారు. ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.
- గుండు వెంకటేశ్వర్లు, హుజూర్‌నగర్

మట్టి అక్రమ రవాణాను అడ్డుకుంటాం



హుజూర్‌నగర్ ప్రాంతానికి అక్రమంగా తరలిస్తున్న అక్రమ మట్టి రవాణాను అడ్డుకుంటాం. నియోజకవర్గంలో మట్టిరవాణాపై అధికారులు, పోలీసులకు తగు చర్యలు తీసుకోవాలని సూచనలు చేశాం. రెవెన్యూ యంత్రాంగం కూడా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.
- సీఐ చరమందరాజు

భారీ వాహనాలకు అనుమతులు లేకున్నా..

హుజూర్‌నగర్ పట్టణంలోకి వాస్తవంగా భారీ వాహనాలకు ఎలాంటి అనుమతులు లేవు. అయినా రాత్రింబవళ్లు పట్టణం మీదుగా మట్టి టిప్పర్ల రవాణా యథేచ్ఛగా జరుగుతుంది. హుజూర్‌నగర్‌లో ఎలాంటి వ్యాపారంచేయాలన్నా కొందరు అధికార పార్టీకి చెందిన నాయకుల కనుసన్నల్లోనే జరుగుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పోలీస్ యంత్రాంగానికి తోడు రెవెన్యూ అధికారులు కూడా అధికార పార్టీ నాయకులకు జై కొట్టడంతో అక్రమాలకు అడ్డూ, అదుపు లేకుండా పోతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికార పార్టీలో ఆ ము గ్గురు నాయకులదే హవా నడుస్తుంది. అధినాయకుల పేరు చెప్పి మట్టి మాఫియాకు శ్రీకారం చుట్టారు. ప్రతిరోజు వంద టిప్పర్ల పైనే మట్టి రవాణాచేస్తున్నారంటే ఏ స్థాయిలో అక్రమ రవాణా జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. నియోజకవర్గంలో ఆ స్టేషన్ ఎస్‌ఐ అంటే అందరికీ హడల్. అధినాయకుల వద్ద మాత్రం నక్క వినయం ప్రదర్శిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ అధికారి ఇప్పుడు మట్టి మాఫియాకు రక్షక భటుడిగా మారినట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

కమనీయం..లక్ష్మీతిరుపతమ్మ కల్యాణం

మేళ్లచెరువు, మార్చి14(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి మేళ్ల చెరువు మండలం లోని వేపలమాధరం, మేళ్లచెరువు, దొండ పాడు గ్రామాల్లో కొలువైన లక్ష్మీ తిరపతమ్మ ఆలయాల్లో గురువారం రాత్రి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రత్యేకంగా అలంకరించిన ఎడ్లబండ్లపై అమ్మ, స్వామి వార్ల ప్రతిమలను ఉంచి గ్రామస్తులు మేళ తాళాలతో కోలాట ప్రదర్శనలతో ఊరేగింపుగా ఆలయాలకు వెళ్లారు. అనం తరం శాస్త్రోక్తంగా పండితులు కల్యాణం నిర్వహించారు. శుక్రవారం ఉదయం జాతర సంద ర్భంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయాలను చేరుకొని అమ్మ వార్లకు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజల అనంతరం తమ మొక్కు బడి చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయ కులు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలి

అంతరించిపోతున్న మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడిభవిష్యత్ భావిపౌరులకు అందించడంలో యువత ముందుండాలని కేజీఎఫ్ (కమ్మ గ్లోబల్ ఫెడరేషన్)అధ్యక్షుడు జెట్టి కుసుమకుమార్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం రాత్రి నిర్వహించిన లక్ష్మీ తిరపతమ్మ కల్యాణ మహోత్సవంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ గన్నవరం ఎ మ్మెల్యే యర్లగడ్డ వెంకట్రావ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం ఉత్సవాల సందర్భంగా స్థానిక కమ్మసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభను వారు ప్రా రంభించి మాట్లాడారు. కమ్మ కులస్తులు పార్టీలకు అతీతంగా ఐక్యంగా ఉండి సహాయ సహకారం అందించాలన్నారు. మేళ్లచెరువులో పార్టీలు వేరైన, కులాలకు అతీతంగా కల్యాణోత్సవాలను జరుపుకోవడం సంతోషకరమన్నారు.



మేళ్లచెరువు: కల్యాణ తంతు నిర్వహిస్తున్న అర్చకులు



కే జీఎఫ్ అధ్యక్షుడు కుసుమకుమార్‌ను సన్మానిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు, పక్కన గన్నవరం ఎమ్మెల్యే వెంకట్రావ్

సంఘం బలోపేతానికి సాయం చేస్తా : ఎమ్మెల్యే వెంకట్రావ్

మండలంలో కమ్మ కులస్తులు తక్కువగా ఉన్న వారు సంఘం బలోపేతానికి చేస్తున్న కృషి అభినందనీయమని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ అన్నారు. జాతర సందర్భంగా ఐక్యంగా ఉండి భారీస్థాయి సాంస్కృతిక కార్యక్రమాలను చేయూత నిచ్చి పెద్ద ఎత్తున నిర్వహించ డం సంఘం మీద వారికి ఉన్న గౌరవానికి నిదర్శ మ న్నారు. పేద కమ్మ కులస్థుల్లో విద్య, వ్యాపార, సంఘం బలోపేతానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని భరోసా కల్పించారు. ముందుగా మండల కేంద్రంలో ఇష్టకామేశ్వరి సమేత స్వయంభు శంభు లింగేశ్వర ఆలయంలో పూజలు చేశారు. జాతర సందర్భంగా కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదానం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు వారి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు నాదెండ్ల బ్రహ్మ చౌదరి, సినీగేయ రచయిత త్రిపురనేని కల్యాణ చక్రవర్తి, ఎర్నేని వెంకట రత్నం, ముత్తరపు పాండురంగారావు, రావెళ్ల సీతారామయ్య, అట్లూరి హరి బాబు, పి.వెంకటేశ్వరావు, వేమూరి సురేష్, మాజీ ఎంపీటీసీ బండారుపల్లి రామకృష్ణ, జె.అశోక్, కందులసురేష్, పి.రవి, వెంకట్ ఉత్సవ కమిటీ సభ్యుల పాల్గొన్నారు.

● హుజూర్‌నగర్ : మండలంలోని వేపలసింగారంలో లక్ష్మీతిరుపతమ్మ-గోపయ్యస్వామి వార్ల కల్యాణం శుక్రవారంవైభవంగా నిర్వహించారు. స్వామి వారికి పట్టు వస్త్రాలను మాజీ సర్పంచ్ ముడెం రాధాగోపిరెడ్డి, మాజీ ఎంపీటీసీ కదిరె వెంకటరెడ్డి దంపతులు అందజేశారు. కార్యక్రమంలో చక్కెర వీరారెడ్డి, నందిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాంబాబురెడ్డి, వెంకటాచారి, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటరెడ్డి, రామ్‌రెడ్డి, అర్చకులు పాల్గొన్నారు.

వైభవంగా కనకదుర్గా దేవి వార్షికోత్సవ పూజలు

మునగాల, మార్చి 14(ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో కనకదుర్గా దేవి ఆలయంలో వార్షికోత్సవ పూజలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. వేద పండితులు 3రోజులుగా హోమాలు, కుంకుమ అర్చనలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో పాడి, పంటలు,సరి సంపదలు సంవృద్ది చెంది, ప్రతి ఒక్కరూ సు:ఖ సంతోషాలతో వర్ధిల్లాలని వేద పండితులు దీవించారు. అనంతరం అన్న దాన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వహకులు, సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్‌లు, భక్తులు, గ్రామ పెద్దలు హాజరై తీర్థ ప్రసాదలు స్వీకరించారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

● జిల్లా వ్యాప్తంగా హోలీ సంబురాలు ● రంగులు చల్లుకుంటూ యువత కేరింతలు

హోలీ వేడుకలు జిల్లా వ్యాప్తంగా ప్రజలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. కులమతాలకు అతీతంగా చిన్నా, పెద్ద భేదం లేకుండా ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ సంబురాలు చేసుకున్నారు. యువకులు పట్టణంలో బైక్‌లపై తిరుగుతూ రంగులు చల్లుకొని తమ స్నేహి తుల తలలపై కొడిగుడ్లు కొట్టారు. యువతులు, మహిళలు తమ తోటివారికి రంగులు పూసుకుంటూ ఉత్సాహంగా వేడుక జరుపుకున్నారు.
- ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్



సూర్యాపేట జిల్లా కేంద్రంలో హోలీ వేడుకల్లో పాల్గొన్న మహిళలు



సూర్యాపేట జిల్లా కేంద్రంలో సహజరంగులతో హోలీ ఆడుతున్న గ్రీన్ ట్రస్టు సభ్యులు



సూర్యాపేట జిల్లా కేంద్రంలో..

కొనసాగుతున్న వేణుగోపాలస్వామి కల్యాణ బ్రహ్మోత్సవాలు

కోదాడ రూరల్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తొగర్రాయి ప్రాచీన రుక్మిణి సత్యభామ గోదాదేవి సమేత సంతాన వేణుగోపాల స్వామి వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాలు శుక్రవారం వైభవంగా కొనసాగాయి. ఉదయం దేవతాహ్వానం, మండప పూజలు, భేరిపూజ, హోమం, ధ్వజారోహణం చేసి సంతానం లేని దంపతులు గరుడ ప్రసాదం అందించారు. ఉత్సవాల్లో భాగంగా ధ్వజారోహణ అనంతరం దంపతులకు స్వామివారి గరుడ ప్రసాదం స్వీకరిస్తే సంతానం కలుగుతుందని ఇక్కడి భక్తుల విశ్వాసం. వేద పండితులు నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణ ఆచార్య, రాజన్ ఆచార్య, దేవాలయ అర్చకులు ముడుంబై విష్ణువర్ధన ఆచార్య, గ్రామపురోహితులు రాకేష్‌శర్మ, నందుల లక్ష్మీనరసింహశాస్త్రి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు, యాదా రమేష్, శ్రీనివాసరావు, అచ్యుతారాం, దేవరశెట్టి నారాయణరావు, కమిటీ సభ్యులు సింగరయ్య, ఏడుకొండలు, దొంగల అనిత, నాగమణి, లింగేశ్వరి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు చేయూత



ఆర్థిక సాయం చేస్తున్న పాండురంగరావు

కోదాడటౌన్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి) : ప్రతిభ కలిగిన పేద విద్యార్థుల ఉన్నత చదువులకు మిత్రమండలి ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేస్తామని డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగరావు అన్నారు. ఇంజనీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్న బాలెబోయిన ఉమాకు, పబ్లిక్‌క్లబ్‌లో శుక్రవారం రూ. 20వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కాపుగల్లు గ్రామానికి చెందిన ఉమకు మిత్రమండలి సభ్యులు రూ10వేలు, వైద్యుడు సుభాష్‌చంద్రబోస్ రూ.5వేలు కొల్లు వెంకటగిరి రూ. 5వేలు, మొత్తంగా రూ20వేలు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రావెళ్ల సీతారామయ్య, మేకల వెంకట్రావు, సత్యబాబు, శ్రీనివాసరావు, నరసయ్య, రామారావు, పట్టాభిరె డ్డి, బొల్లు రాంబాబు, ఓరుగంటి రవి, లింగారెడ్డి, తీగల కరుణాకర్, రామారావు, నల్లూరి రవి, నెల్లూరి వెంకటేశ్వర్లు, పసుపులేటి నాగేశ్వరరావు, పుల్లయ్యగౌడ్ పాల్గొన్నారు.

జగదీష్‌రెడ్డి సస్పెన్షన్ సరికాదు

అనంతగిరి, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలకు సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని సస్పెండ్ చేయడం సరికాదని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. కాంగ్రెస్ నాయకులకు పాలన చేతకాక ప్రజా గొంతుకై మాట్లాడుతున్న జగదీష్‌రెడ్డిని సస్పెండ్ చేశారని వివరించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

గరిడేపల్లి, మార్చి 14: బైక్ ట్రాక్టర్ ట్రక్కుకు వెనుక నుంచి ఢీ కొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండలం లోని అప్పన్నపేటలో గురువారం రాత్రి జరిగింది. ఎస్‌ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. నేరేడుచర్లకు చెందిన పారేపల్లి శ్రీను తన మిత్రుడు మహేందర్‌తో కలిసి బైక్‌పై హుజూర్‌నగర్ వెళ్తున్నారు. ఈ క్రమంలో అప్పన్నపేట గ్రామ శివారులో ట్రాక్టర్ డ్రైవర్ సడెన్ బ్రేక్ వేయడంతో వెనుకాల బైక్‌పై ఉన్న ఇద్దరికిగాయాలయ్యాయి. వారిని 108లో హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం డాక్టర్ల సూచనల మేరకు సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుడి మేనమామ బత్తిని లక్ష్మీనర్సు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

పబ్లిక్ డిమాండ్
PUBLIC DEMAND

రేషన్ బియ్యం కోసం ఎదురుచూపులు

(ఆంధ్రజ్యోతి-అనంతగిరి) : నిరుపేద కుటుంబాల ప్రజలు రేషన్ బియ్యం కోసం ఎదురుచూస్తున్నారు. ప్రతి నెల 1వ నుంచి దుకాణాలకు బియ్యం సరఫరా చేరడంతో పాటు పంపిణీ కూడా ప్రారంభం అయ్యేది. ఈ నెల 14 రోజులు గడిచినా అనంతగిరి మండల పరిధిలోని వెంకట్రాంపురం, గోల్‌తండా, వాయిలసింగారం, వసంతపురం, అమీనాబాద్, కిష్టాపురం, మొగలాయికోట, లక్కారం, గొండ్రియాల, కొత్తగూడెం, రేషన్ దుకాణాల చుట్టూ పేద ప్రజలు ప్రదక్షిణలు చేస్తున్నారు.